


# ఈకాలం

THE HONEST TELUGU DAILY




బుధవారం 18-03-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :139 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల




## మీ సాయం మాకక్కర లేదు..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు.యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభిం

## సమాజానికి చీడలా..

### డ్రగ్స్ మహమ్మారి !



**ఉడ్తా పంజాబ్...** పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి.



ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. పేజి 2లో ▶

## కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య



- అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి
- పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్

2లో..

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్




అమరావతి: మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈనెల 31లోపు బకాయిలు చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఇప్పటికే వడ్డీతో పన్ను చెల్లిస్తే తదుపరి బిల్లులో మినహాయింపు ఇస్తామని తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ జీవో నంబర్ 58 జారీ చేశారు.

## ఒక్కో కుటుంబానికి కలిగే లబ్ధి ఎంతో లెక్కలతో చెబుతాం: భట్టి

₹

కుటుంబాల వారీగా లబ్ధి: ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎంత మేర ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందో త్వరలోనే లెక్కలతో సహా వివరిస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు.

ఉచిత విద్యుత్: రాష్ట్రంలో ఇప్పటికే 53 లక్షల మందికి 'గృహ జ్యోతి' పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.



2లో..

## వివేకా హత్య కేసు..

### నిజాలు దాచేందుకు వైకాపా యత్నం: మంత్రి అనగాని



2లో..

## పీసీసీ అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని నియమించాలి: కోమటిరెడ్డి



హైదరాబాద్: టీపీసీసీ పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిని చేయాలన్నారు. ఆయన ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ అని కొనియాడారు. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని.. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారన్నారు. ఆయన పీసీసీ చీఫ్ అయితే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 100 సీట్లు వస్తాయని పేర్కొన్నారు.

## ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలి: మంత్రి లోకేశ్

- లక్ష్యం: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ఏకైక లక్ష్యం కావాలి.
- పెట్టుబడులు: గత 20 నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయి.
- ప్రముఖ సంస్థలు: గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిత్తల్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు మొగ్గు చూపాయి.
- సింగిల్ ఎజెండా: ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా అధికారులు పని చేయాలి.
- ప్రాజెక్టుల గ్రౌండింగ్: కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, ఆ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలి.




2లో..

## జగన్‌కు ధైర్యముంటే అభిశంసన తీర్మానానికి మద్దతివ్వాలి: షర్మిల



2లో..

## ఈ అమ్మాయిలు నిజం కాదు..

### రాత్రివేళ వచ్చే అలాంటి యాడ్స్‌తో జాగ్రత్త: సజ్జనార్



2లో..

## కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం: మంత్రి శ్రీధర్‌బాబు




హైదరాబాద్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. " కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# సంపాదకీయం

## బడబాగ్నిలో ?బతుకు'బండ'లు!

భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించిన అయిదు సంవత్సరాలకు రెండు ఆధునిక ?ఉపకరణాలు భారతీయ గృహజీవనంలోకి ప్రవేశించాయి. అవి, ఒకటి ప్రెషర్ కుక్కర్, మరొకటి ఎల్పీజీ సిలిండర్. వీటి మూలాలు విదేశాలలో ఉన్నప్పటికీ, ఆధునిక భారతీయ కుటుంబంలో ఒక అనివార్యమైన భాగంగా, ఒక ఆకాంక్షాత్మక జీవన శైలికి ఆలంబనగా ఉన్నాయి. వంటగదిలో ఒకటి లేదా రెండు ప్రెషర్ కుక్కర్లు, ఎల్పీజీ సిలిండర్లు ఉండడమనేది నేటి భారతీయ కుటుంబ ప్రతిష్ఠ, శ్రేయస్సు, సామాజిక ఆకాంక్షలకు ఒక తార్కాణం. గత శతాబ్ది సినిమాలలో హీరో లేదా హీరోయిన్ కుటుంబ పేదరికాన్ని సూచించేందుకు కట్టెల పొయ్యిపై వంట చేస్తూ, చుట్టుముట్టిన పొగతో ఊపిరాడక సతమతమవుతున్న ఒక మహిళను చూపించడం సర్వసాధారణంగా ఉండేది.

ఎల్పీజీ సిలిండర్‌కు ఉన్న రాజకీయ ప్రాధాన్యమూ తక్కువేమీ కాదు. గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాలకు పరిశుభ్రమైన వంట ఇంధనాన్ని సమకూర్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయువై-- దీనిని 2016లో ప్రవేశపెట్టారు) ఆ రాజకీయ ప్రాధాన్యానికి అద్దం పడుతుంది. ప్రధానమంత్రి నుంచి అమితానందంతో, ఎనలేని కృతజ్ఞతా భావంతో ఎల్పీజీ సిలిండర్లు అందుకుంటున్న గ్రామీణ మహిళలను చూపిస్తున్న వాణిజ్య ప్రకటనలు బీజేపీ ప్రచార వ్యూహాలలో అగ్రస్థానంలో ఉండటం రెడ్ సిలిండర్ల రాజకీయ ప్రాధాన్యాన్ని మరింతగా విశదం చేస్తోంది. అయితే సగటు భారతీయ కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తోన్న ఎల్పీజీ సిలిండర్ల సరఫరా ఇప్పుడు ప్రపంచ భౌగోళిక రాజకీయాల సుడిలో చిక్కుకుంది. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం, పర్యవసానంగా హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఇరాన్ ఆంక్షలు విధించడంతో, లక్షలాది సామాన్య కుటుంబాల వంటశాలలకూ ఆ యుద్ధతాకిడి చేరింది. భారత్‌కు దిగుమతి అయ్యే ఎల్పీజీలో అత్యధిక భాగం హోర్ముజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. ఇరాన్ పాలకులు భారత్ దిగుమతులకు ప్రత్యేక అనుమతినిచ్చినప్పటికీ సమస్య తీవ్రత సత్వరం తగ్గిపోయేది కాదు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల అమెరికా, యూరోపియన్ దేశాలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదల, వినియోగదారుల ఆగ్రహావేశాలకు ప్రపంచ మీడియా తీవ్ర ప్రాధాన్యం ఇస్తోంది. కానీ, అభివృద్ధి చెందుతున్న దేశాలపై, మరీ ముఖ్యంగా ఆ దేశాలలోని పేదల బతుకుదెరువుల పైన పడుతున్న యుద్ధ విషమ ప్రభావాల గురించి పట్టించుకోకపోవడం పూర్తిగా గర్హనీయం.

ఘన ఇంధనాలను-- వంటచెరకు వాటికొక ఉదాహరణ-- మండించడం వాయు కాలుష్యానికి దారితీస్తుంది, దాని ప్రభావం ప్రజలు, ముఖ్యంగా పేదల ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుంది. వంట కార్యకలాపాలలో ఉపయోగించే ఘన ఇంధనాల ప్రభావానికి సంబంధించి నాలుగు పరస్పర ప్రభావమున్న అంశాలు ఉన్నాయి. అవి: వర్గం, కులం, జెండర్, గ్రామీణ-- పట్టణ అంతరాలు. ఈ ఇంధనాల ఉపయోగం పేదల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఆర్థిక స్థితిగతులు కాస్త మెరుగ్గా ఉన్న కుటుంబాలపై కూడా దీని ప్రభావం ఉన్నా, పేదలపై ఉన్నంతగా ఉండదు. ఇందుకొక కారణం జనాభా సాంద్రత. గృహ సముదాయాలు కిక్కిరిసి ఉన్న ప్రాంతాలలో పేదలు నివసిస్తుంటారు. వారు ఉండే గృహాలు ఇరుకుగా ఉంటాయి. పొయ్యి నుంచి లేచే పొగ ఇల్లంతా వ్యాపించడం పరిపాటి. నిర్దిష్ట గృహంలోనివారే కాకుండా ఆ ప్రాంతంలో నివసిస్తున్న ఇతరులు కూడా ఆ కాలుష్యం బారిన పడతారు.

లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ తదితర పరిశుభ్ర ఇంధనాలు అందుబాటులో ఉండడమనేది కులంపై ఆధారపడి ఉన్నదని కూడా ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ ఎల్పీజీని ప్రధాన వంటగ్యాస్‌గా ఉపయోగించుకుంటున్న అగ్రకులాల కుటుంబాల శాతం, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలకు చెందిన కుటుంబాల శాతం కంటే మూడు లేదా నాలుగు రెట్లు అధికంగా ఉన్నది. ఆయా వర్గాల నివాసస్థలాలు కూడా ఆ వ్యత్యాసానికి కారణమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సామాజికంగా అట్టడుగువర్గాల వారు సాధారణంగా ఊరికి దూరంగా నివసిస్తుంటారు. ఆ ప్రదేశాలకు రవాణా సదుపాయాలు అంతగా ఉండవు. ఎల్పీజీ సిలిండర్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా, వాటి రవాణాకు పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా పట్టణ ప్రాంతాలలోని పేదల కంటే గ్రామీణ ప్రాంతాల పేదలు ఆధునిక ఇంధనాలపై కాకుండా సంప్రదాయ ఇంధనాలపైనే ఆధారపడడం తప్పనిసరి అవుతోంది. వంటగ్యాస్‌ను నిరుపేదలకూ అందుబాటులోకి తీసుకురావడంలో సరైన గుర్తింపు పొందలేకపోతున్న సంక్లిష్ట సమస్య ఇది.

సంప్రదాయక ఇంధనాల (వంట చెరకు, పిడకలు, పంట అవశేషాలు మొదలైనవి)తో వంట చేసుకునే కుటుంబాలలో పొగ కాలుష్యానికి బాధితులు అవుతున్నది మహిళలు, బాలికలే. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల కుటుంబాలలో ఒకే విధంగా ఉంటోంది. ఆహారాన్ని తయారు చేసే బాధ్యత పూర్తిగా మహిళలది కావడమే ఇందుకు కారణం. కాగా వంటకు ఏ విధమైన ఇంధనాలను ఉపయోగించాలనే నిర్ణయం తీసుకోవడం సాధారణంగా పురుషుల బాధ్యతగా ఉంటోంది. మన సమాజంలో సర్వసాధారణంగా ఉన్న జెండర్ అసమానతల దృష్ట్యా కుటుంబ బడ్జెట్‌లో మహిళా ఆరోగ్యానికి కేటాయింపులకు సరైన ప్రాధాన్యం లభించడం అరుదు. కుమార్తెలు బాల్యం నుంచే ఇంటి పనులు, ముఖ్యంగా వంట పనుల్లో తల్లికి సహాయపడుతుంటారు. ఈ కారణంగా వారు చిన్న వయసు నుంచే వంటగదిలో పొగ కాలుష్యానికి గురవుతారు. వారిలో చాలామంది జీవితాలు ఆ తరువాత కూడా అటువంటి పరిస్థితులలోనే కొనసాగుతాయి.

ఇలా అనారోగ్యం పాలయ్యే అవకాశాలను తగ్గించడంతో పాటు వంటగ్యాస్ సౌలభ్యం మహిళలకు మరో శ్రేయోదాయక ప్రయోజనాన్ని కూడా సమకూరుస్తోంది. ఎల్పీజీ అందుబాటులో ఉండడం వల్ల వంటచెరకును సేకరించుకోవల్సిన ప్రయాస లేకుండా పోవడంతో పాటు వంట త్వరితగతిన పూర్తవుతుంది. ఫలితంగా మహిళలకు గణనీయమైన సమయం ఆదా అవుతుంది. దీనివల్ల గృహ సంబంధ బాధ్యతల నిర్వహణలో గొడ్డు చాకిరీ, చిరాకులు తప్పిపోయి గృహిణులకు ఖాళీ సమయం లభ్యమవుతోంది. ఈ తీరిక సమయాన్ని పఠనం, టీవీ వీక్షణం మొదలైన ఉల్లాసాలకు ఉపయోగించుకునే వెసులుబాటు వారికి కలుగుతోంది. ఉల్లాసంగా గడపడం ద్వారా తమ ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబ పోషణకు అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకు కూడా ఆ సమయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోగలుగుతున్నారు. తత్ఫలితంగా తమకొక ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించుకోగలుగుతున్నారు. దమ్మిడ జీతం, భత్యం లేకుండా అరక్షణం తీరిక లేకుండా పొద్దస్తమానం పనిచేస్తున్నా దొరకని ఆర్థిక స్వాతంత్ర్యం వంటగ్యాస్ సదుపాయంతో సమకూరుతున్న సమయ వెసులుబాటుతో లభిస్తుంది. దీంతో తమ జీవనరీతులను స్వయంగా తీర్చిదిద్దుకునే సౌలభ్యం మహిళల ఆత్మగౌరవానికీ విశేషంగా దోహదం చేస్తోంది. మహిళల జీవితాల్లోని ఈ సంతోషకర పరిస్థితులకు గ్యాస్ సిలిండర్ నిర్ణయాత్మకంగా తోడ్పడుతుందని ఘంటాపథంగా చెప్పవచ్చు.

దేశీయ ఎల్పీజీ అవసరాలను తీర్చుకోవడానికి భారత్ పెద్ద ఎత్తున దిగుమతులపై ఆధారపడుతోంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉధృతమైన యుద్ధం వల్ల దిగుమతులకు ఏర్పడిన ఆటంకంతో ఎల్పీజీ కొరత మున్నెన్నడూ లేని రీతిలో ఉంది. దేశవ్యాప్తంగా వాణిజ్య కార్యకలాపాలపై ఇది ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్యాస్ కొరతతో రెస్టారెంట్లు, హోటల్స్ తమ కార్యకలాపాలను నిలిపివేయడం అనివార్యమైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది ప్రజల జీవనోపాధులను దెబ్బతీస్తోంది. ఇంతకంటే ఆందోళనకరమైన విషయమేమిటంటే వంటగ్యాస్ అలభ్యతతో పేదల శ్రేయస్సుకు వాటిల్లుతున్న ముప్పు. వ్యక్తిగత, కుటుంబ సుఖ సంతోషాలకు ప్రతీకగా ఎల్పీజీ సిలిండర్‌కు జనప్రియ సంస్కృతి మంగళహారతులు పట్టడం సత్యదూరమేమీ కాదు. సంప్రదాయ కట్టెల పొయ్యి నుంచి ఎల్పీజీ స్టవ్ ప్రకాశవంతమైన నీలి జ్వాలకు

# రాష్ట్రంలో 14 వేల టన్నుల

మొదటిపేజీ తరువాయి
మంగళగిరి: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలి: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి
మంగళగిరి: రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ (ఛీఖితీఖి ూశీఎవంష్ట్ర) అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు(ూఞూజుణదీ) నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ధైర్యముంటే అభిశంసన తీర్మానానికి మద్దతివ్వాలి: షర్మిల

మొదటిపేజీ తరువాయి
విజయనగరం: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ధైర్యముంటే సీఈసీ జ్ఞానేశ్వర్‌పై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలని ఏపీసీసీ చీఫ్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె.. వైకాపా ఎంపీలు ఇండియా బ్లాక్ ఎంపీలతో కలిసి సంతకాలు పెట్టాలని, అభిశంసనకు మద్దతిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. " రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోంది" అని షర్మిల ఆరోపించారు.ఎంద

# వివేకా హత్య కేసు..

## నిజాలు దాచేందుకు వైకాపా యత్నం: మంత్రి అనగాని

మొదటిపేజీ తరువాయి
అమరావతి: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిజాలు దాచేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. చెల్లెలు సునీత బాధపై స్పందించకుండా నిందితుడితో ప్రెస్‌మీట్ పెట్టిస్తారా?అని ప్రశ్నించారు. బాబాయ్‌ను చంపిన వారిని కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " ఐదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు వాస్తవాలను జగన్ ఏమార్చారు. అధికారం పోయాక బలప్రదర్శన చేస్తున్నారే తప్ప ప్రజలపై ప్రేమ లేదు. జగన్ చెప్పే అబద్ధాలు నమ్మకుండా ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు" అని అనగాని అన్నారు. ఈ సందర్భంగా వివేకా హత్యపై జగన్, అవినాష్‌రెడ్డి వ్యాఖ్యల వీడియోలు ప్రదర్శించారు.

# ఈ అమ్మాయిలు నిజం కాదు..

మొదటిపేజీ తరువాయి
మారుతున్న పరిస్థితుల రీత్యా ఒంటరితనానికి అలవాటు పడే యువతను లక్ష్యంగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు హైదరాబాద్ నగర పోలీసులు. ఇందులో భాగంగా "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ యువతను ఆకర్షించే రీతిలో సోషల్ మీడియాలో వస్తోన్న యాడ్స్‌పై ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. అయితే, దీని వెనుక ఉన్నది తీయని మాటలు కాదు.. నిలువునా దోపిడీ చేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

**వీడియో కాల్ చేశారో.. అంతే!**

"యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని నేరగాళ్లు పన్నుతున్న హనీట్రాప్ ఇది. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదు. అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలే. మాయమాటలకు బుట్టలో పడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లే. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయి. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేశారో.. ఇక అంతే. అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారు. ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ చేస్తూ సెక్స్‌టార్షన్‌కు దిగుతారు. దీంతో పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం.

**మోసపూరిత ప్రకటనలపై కఠిన చర్యలు**

యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు అవ్వరు.. ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువును దెబ్బతీసే భారీ కుట్ర దాగి ఉందని తెలుసుకోండి. క్షణికావేశంలో గుర్తు తెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకొని మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు. రాత్రి వేళల్లోనే ఈ తరహా యాడ్స్ దర్శనమిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండండి. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఈ తరహా సైబర్ వలలో చిక్కుకుంటే.. పరువు పోతుందేమోనని భయపడొద్దు. తక్షణమే 1930 టోల్ ఫ్రీ

# సమాజానికి చీడలా.. డ్రగ్స్ మహమ్మారి !

మొదటిపేజీ తరువాయి
ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినపుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

మొదటిపేజీ తరువాయి
అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఎ÷-గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది.

# ఒక్కో కుటుంబానికి కలిగే లబ్ధి ఎంతో లెక్కలతో చెబుతాం: భట్టి

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు.

గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు.

ఈకాలం
THE HONEST TELUGU DAILY
18-03-2026

# రైతు గోస.. బీజేపీ ధ్యాస!










**ఈకాలం హైదరాబాద్**

రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలకు ముందు, శాసనసభ పక్ష ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నేతృత్వంలో రైతులతో కలిసి ప్రత్యేకంగా నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సమర్పించిన సుమారు లక్ష దరఖాస్తులను రిక్షా బండి మీద, తలపై మోసుకుంటూ గన్ పార్క్ వరకు కాలి నడకన వచ్చి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి కీలక డిమాండ్లు వినిపించారు. రాష్ట్రంలో వెంటనే ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని, రైతన్నలకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని, రైతుభరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యేలు రామారావు పాటిల్, హరీష్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి పాల్గొని రైతుల డిమాండ్లకు మద్దతుగా నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమం అనంతరం బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.

## జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం



నాయకులుతెలంగాణరాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకుడు సాధని భూమన్న యాదవ్. ఆధ్వర్యంలో 468 గ్రామ పంచాయతీల కు జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్ శివరాం నాయక్ ని ఎన్నుకున్న సందర్భంగా సారపాక సెంటర్లో ఘన స్వాగతం పలికి సంబరాలు జరుపుకున్నారు. పూలమాలలతో, శాలువాల తో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## స్కూటీ డిక్కీ నుంచి రూ.8 లక్షలు కొట్టేశారు



జహీరాబాద్ తహశీల్దార్ ఆఫీస్ వద్ద మంగళవారం స్కూటీ డిక్కీ నుంచి క్షణాల్లో రూ.8లక్షలు కొట్టేశారు. బాధితుడు నరసింహారెడ్డి భూమి రిజిస్ట్రేషన్ కోసం ఎస్బీఐ బ్రాంచ్ నుంచి రూ.8 లక్షలు డ్రా చేసి స్కూటీ డిక్కీలో పెట్టుకొని కార్యాలయం లోపలికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి దుండగులు నగదును దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు నుంచి దుండగులు వెంబడించి ఉంటారని అనుమానిస్తున్నారు.

# వారపు వడ్డీ విషవలయం నుండి సామాన్య ప్రజలకు విముక్తి..

**- వడ్డీ ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రతీరోజు సూర్యుడు ఉదయించడం లోకానికి వెలుగును పంచడానికే కావచ్చు.. కానీ అప్పులు చేసిన పిదవారికి మాత్రం మరొక రోజు వడ్డీ పెరిగింది అనే భయం కోసమే. ఆపద సమయంలో చేబదులు అడిగితే, "మేమున్నాం" అని కొండంత అండగా కనిపించే వడ్డీ వ్యాపారులు, తీరా సమయం గడిచేకొద్దీ నోరు తెరిచిన బకాసురుల్లా మారిపోతున్నారు. సామాన్యుడికి ఉన్న అత్యవసరాన్ని, అతడు ఇంకెక్కడికీ వెళ్లలేడనే నిస్సహాయతను ఒక "అలుసుగా" తీసుకుని, వారి రెక్కల కష్టాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుంటున్నారు. ఒక సామాన్య ఆటో డ్రైవర్.. ప్రతీ రోజు రాత్రి, పగలు తేడాలేకుండా ఎండనక, వాననక కష్టపడితే వచ్చే ఆ నాలుగు వందల రూపాయల కోసమే అతని ఆరాటం. కానీ, ఆ సంపాదన ఇంటికి చేరకముందే రోడు మీద పొంచి ఉంటాడో "వడ్డీ బకాసురుడు" "వారం తిరిగింది.. వడ్డీ ఏది?" అంటూ గర్జించే ఆ గొంతు వింటేనే ఆ పేదవాడి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. సహాయం పేరుతో మొదలయ్యే ఈ బంధం, చివరకు ప్రాణాలు తీసే మృత్యుపాశంలా మారుతోంది.ముఖ్యంగా ఈ వారపు వడ్డీల విషవలయం సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటోంది. వారం తిరగకముందే అసలు కంటే ఎక్కువ వడ్డీని గుంజుతూ అమాయక ప్రజల జీవితాలను వీరు చిన్నాభిన్నం చేస్తున్నారు. తాజాగా కామారెడ్డి టౌన్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ ముఠాను పట్టుకోవడం జరిగింది. బ్యాంకుల వద్ద మాటు వేసి, అత్యవసరంగా లోన్లు కావాల్సిన ఆటో డ్రైవర్లు, రైతులు మరియు నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని, అప్పులు ఇస్తామంటూ ఆశ చూపి, ముందస్తుగానే వడ్డీ పేరుతో నగదు వసూలు చేస్తూ ఈ గ్యాంగ్ వంచనలకు పాల్పడుతోంది. కేవలం కామారెడ్డిలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని వెస్ట్ గోదావరి, రాజమండ్రి వంటి ప్రాంతాల్లోనూ వేళ్లూనుకున్న ఈ ముఠా నుండి వందలాది ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, వేలిముద్రల పత్రాలు మరియు బంగారాన్ని అంతేకాకుండా వారు ఉపయోగిస్తున్న ఒక నంబర్ ప్లేట్ లేని ఒక వాహనం పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ముఖ్యంగా సత్తి సాయిరామ్. తలారి రాజు వంటి నిందితులు బాధితులను వారం వారం అసలుతో సహా కట్టాలని బెదిరిస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్రమంలో పోలీసులు పకడ్బందీగా దాడి చేసి వారిని కటకటాల్లోకి నెట్టారు.అయితే, "అన్యాయం ఎంతో కాలం సాగదు" అని నిన్నటి పోలీసుల చర్య నిరూపించింది. బాధితుడు ధైర్యంగా ముందుకు వచ్చి కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుల ఆట కట్టించారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైలు ఊచల వెనక్కి నెట్టడమే కాకుండా, వారి వద్ద బందీలుగా ఉన్న వందలాది ప్రామిసరీ నోట్లు, చెక్కులు, నగదు మరియు బంగారం, వాహనం స్వాధీనం చేసుకున్నారు. చట్టం ఎవరినీ వదలదని పోలీసులు గట్టి హెచ్చరిక జారీ చేశారు. బాధితులు భయపడకుండా పోలీసులను ఆశ్రయిస్తే, ఇలాంటి అరాచక శక్తుల పీడ వదిలించడం సాధ్యమేనని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

## అవి పువ్వులు కాదు.. వానరాళ్లు



ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా అకాల వర్షం బీభత్సం సృష్టిస్తోంది. మంగళవారం పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద భారీ సైజులో వడగళ్ల వాన కురిసింది. గార్డెన్ ఏరియాలో పచ్చటి గడ్డిపై వడగళ్లు పడటంతో తెల్లని పూలు పరిచినట్లుగా దర్శనమిచ్చాయి. ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల మొక్కలు, చెట్లు నేలకొరిగాయి. ఈ దృశ్యాన్ని స్థానికులు ఆసక్తిగా చూసినప్పటికీ పంట నష్టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపాలనప్రగతి,,,కాటాపురంకు పురోగతి!!

**- సబ్ టేషన్ లొ 3,15 ఎం వి ఎ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు,,,**

**- 99రోజులకార్యక్రమంలొవిద్యుత్ లోవొల్టేజి పరిస్కారం,,**

**- ఈగ్రామానికి ప్రత్యేకంగాలోవొల్టేజిని అరికట్టుటకు,,,**

**- ట్రాన్స్ ఫార్మర్లనుప్రారంభించిన సర్పంచు దిడ్డిమొహన్ రావు,,**

**- ఇకనుంచి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఇవి దోహదం,,**

**- ఎస్ ఈ ఆనందం ప్రత్యేకచొరవతొ ఏర్పాటు,,,**



ప్రజాపాలన ప్రగతిలొ బాగంగా 99 రోజుల కార్యక్రమంలొ గ్రామాలకు విద్యుత్ వెలుగుల ప్రగతి కలుగుతున్నాయి,,ఇందులొ బాగంగా తాడ్వాయి మండలం లోని కాటాపురంలొ ఉన్నటివంటి విద్యుత్ సబ్ స్టేషన్ లొ ఫిషర్ చానల్ లోవొల్టేజిని అరికట్టెందుకోసం 3,,15 ఎం వి ఎ శక్తిగల రెండు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయించినట్లు ట్రాన్స్ కొ ఎన్ పి డి ఎల్ ఎస్,, ఈ ఆనంద్ కృషితొ తెప్పించారని డి ఈ పుల్సం నాగేశ్వర్ రావు తెలిపారు, ఈట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుతొ కాటాపురం టౌన్ కు విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు, అంతెకాకుండా మరొక ట్రాన్స్ ఫార్మర్ ద్వార ఈగ్రామం పరిదిలొని గ్రామపంచాయితీలకు విద్యుత్ సరఫరా అందిస్తాయన్నారు, ఈ ట్రాన్స్ ఫార్మర్లను గ్రామాన్ని దృష్టిలొ ఉంచుకుని వీటిని ఏర్పాటుచేసినట్లు సూచించారు,,

**ట్రాన్స్ ఫార్మర్లనుప్రారంభించి నసర్పంచుదిడ్డిమొహన్ రావు**

కాటాపురంలొని సబ్ స్టేషన్ లొ విద్యుత్ ట్రాన్సుఫార్మర్లను సర్పంచు దిడ్డిమొహన్ రావు ప్రారంభించారు ఈసం దర్భంగా ఆయన మాట్లా డుతు ఎన్పిడిసి ఎల్ ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవతొ విద్యుత్ సమస్య పరిస్కారం అవుతుందన్నారు చాలాకాలంగా ఈసమస్యతొ గ్రామస్తులు,,రైతులు ఇబ్బం దులు పడేదన్నారు ఎస్ ఈ పెద్దసారు చొరవ, డి ఈ పుల్సంనాగేశ్వర్ రావు పట్టుదలతొ ఈట్రాన్స్ ఫార్లను తెప్పించడ ఎంతొగొప్పవి షయం అన్నారు అంతెకాకుం డా కాటాపురం కు ఇకనుంచి కాటాపురంకు నిరంతర విద్యుత్ వెలుగు ఉంటా యన్నారు ఈక్రమంలొ చుట్టు పక్కల గ్రామపంచాయితిలకు కూడ నిరంతర విద్యుత్ వెలుగులు సరఫరా అయెం దుకు వీలుక లుగుతుం దన్నారు ఎన్పిడిసి ఎల్ ఎస్ ఈ ,,,డి ఈ పుల్సం నాగేశ్వర్ రావులకు ప్రత్యేక దన్య వాదాలు తెలిపారు,,ట్రాన్స్ కొ మండలస్తాయి అధికారులు, కాటాపురం గ్రామస్థాయి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు,

**హజరైన ట్రాన్స్ కొ అధికారు లు,,గ్రామస్తులు,,,!!**

కాటాపురంలొని సబ్ టేషన్ లొ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ట్రాన్స్ కొ అధికారులు సిబ్బంది మేడిశెట్టిరమణయ్య ,నర్సింంరావు ,,సతీష్ కుమార్,అమీర్ పాషా,, హరీష్,,మకుందం,,గ్రామస్తులు గడ్డంసత్యం విజయ్,,రాజు తదితరులు

## జన గణన ఆధారంగానే సంక్షేమ పథకాల రూపకల్పన..

**- అదనపు కలెక్టర్ మధుమోహన్**



జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించబడతాయని అదనపు కలెక్టర్ మధుమోహన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు.ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగం తో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతుల పై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని, అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ శిక్షణ లో సీఈఓ చందర్, సి.పి. ఓ. రఘునందన్, డి.పి.ఓ. మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాల బాలికలను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి టీకా వేయించాలి..

14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి. టీకా సేవల విస్తరణ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ( డిఎంహెచ్వో), కామారెడ్డి ద్వారా ప్రజలకు తెలియజేయబడునది ఏమనగా, 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి.(హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమం ఇప్పటికే జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది.ప్రస్తుతం ఈ టీకా క్రింది కేంద్రాలలో అందుబాటులో ఉంది: 1.ఏం.సి.హెచ్. బాన్సువాడ 2. జి.జి.హెచ్. కామారెడ్డి ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు, రేపటి నుండి క్రింది కేంద్రాలలో కూడా టీకా సేవలు ప్రారంభించబడుతున్నాయి: సి.హెచ్.సి. ఎల్లారెడ్డి సి.హెచ్.సి.పిట్లం ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ నివారణకు అత్యంత ప్రభావవంతమైనది. అందువల్ల తల్లిదండ్రులు తమ 14 సంవత్సరాల బాలికలను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి టీకా వేయించాలి.ఈ టీకా సురక్షితమైనది, సమర్థవంతమైనది మరియు ఉచితంగా అందించబడుతుంది.టీకా వేయు సమయం: ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు.ప్రతి తల్లిదండ్రి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలి.

# పాలకుల విధానాలతో వ్యవసాయం సంక్షోభంలోకి
# కూలీలుగా మారుతున్న రైతాంగం

- ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్
- రాష్ట్ర మహాసభల గోడ పోస్టర్ ఆవిష్కరణ




అశ్వారావుపేట : దేశాన్ని ఏలుతున్న పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఫలితంగా రైతులు తమ భూములను కోల్పోయి కూలీలుగా మారుతున్నారని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వారావుపేటలోని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలకులు స్వదేశీ వ్యవసాయ విధానాలను విస్మరించి, సామ్రాజ్యవాద మరియు స్వదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్ పోటీని తట్టుకోలేక రైతాంగం దివాలా తీస్తోందన్నారు. సొంత భూమి లేని వ్యవసాయ కూలీల సంఖ్య కోట్లకు చేరుతోందనీ, హెక్టారు లోపు భూమి ఉన్న రైతులు కూడా ఉపాధి లేక కూలీలుగా మారుతున్నారన్నారు.
సంవత్సరంలో కేవలం 60 రోజులు మాత్రమే పని దొరుకుతున్న దుస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న కూలీల బతుకులు బాగుపడాలంటే, వారికి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం అణచివేస్తోందని, అడవుల నుండి వారిని వెళ్లగొట్టి కార్పొరేట్లకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగం, రైతాంగ ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, త్వరలో జరగనున్న ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈనెల 21న అశ్వారావుపేట సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగే ఏఐపీకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావడిగుండ్ల సర్పంచ్ బాడిస లక్ష్మణరావు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పీవైఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్, కంగాల మంగరాజు, కారం వెంకటేష్, గొంది లక్ష్మణరావు, ధర్మల రాంబాబు, కారం సీతారాములు, కారం తులసి, గోకినపల్లి గంగ, సున్నం చంద్రకాంత, వాసం పోతురాజు, కొమరం లక్ష్మి, కంగాల భూలక్ష్మి, మడివి శ్రీను, కంగాల వెంకటేష్, కన్నయ్య, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన దొంతికుంటచెరువు సర్వే..

- ఆక్రమణదారుల గుండెల్లో వణుకేనా?





అశ్వారావుపేట, :ఏళ్ల తరబడి సాగుతున్న అక్రమాల పర్వం, పాలకుల ఉదాసీనత, అధికారుల అండదండలు వెరసి 35 ఎకరాల విస్తీర్ణం కలిగిన దొంతి కుంట చెరువు నేడు 23 ఎకరాలకు కుంచించుకుపోయింది. మినీ ట్యాంక్ బండ్ పేరుతో ప్రభుత్వం రూ.5 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, ఆ పనుల వెనుక సామాన్య రైతు ప్రయోజనాల కంటే ఆక్రమణదారుల స్వార్థమే ఎక్కువగా కనిపిస్తోందని ఆయకట్టు రైతాంగం గగ్గోలు పెడుతోంది. ఆలస్యంగానైనా కళ్లు తెరిచిన యంత్రాంగం బుధవారం సర్వే ప్రారంభించడంతో, ఈ సర్వే నిజంగా చెరువును కాపాడుతుందా? లేక ఆక్రమణలకు అధికారిక ముద్ర వేస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది.?చెరువును సుందరీకరించాలన్న తలంపు మంచిదే అయినా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు రైతులను ఆందోళనలో పడేస్తున్నాయి. ఆయకట్టుకు నీరు అందించాల్సిన కాలువలను వెంచర్ల పేరుతో పూడ్చివేస్తుంటే, అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట చేతికి వచ్చే తరుణంలో అభివృద్ధి పేరుతో చెరువు నీటిని తోడేయడం రైతుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధులను పట్టించుకోకుండా చెరువు గర్భంలోనే సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం వెనుక అదృశ్య హస్తాలు ఎవరివి?? చెరువు రక్షణ కవచంలా ఉండాల్సిన పంచాయతీరాజ్ శాఖే, అక్రమాలకు రాజమార్గం వేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు స్థలంలో సిమెంట్ రోడ్లు వేయడం ద్వారా ఆక్రమణదారులకు పరోక్షంగా హక్కులు కల్పించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులు విదిల్చే తైలాల కోసం అశ్వారావుపేట ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని రైతాంగం తీవ్రంగా విమర్శిస్తోంది. రైతుల పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం సర్వేకు శ్రీకారం చుట్టింది. ?35 ఎకరాల చెరువు 23 ఎకరాలకు ఎలా మారింది మిగిలిన 12 ఎకరాల చెరువు గర్భం ఏమైంది ఇప్పుడు చేస్తున్న సర్వేలో పాత రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయిస్తారా? లేక ప్రస్తుతం ఉన్న ఆక్రమణలను మినహాయించి కొత్త హద్దులు గీస్తారా" అని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం 35 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించాలని, చెరువు గర్భంలో అక్రమంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను డ్రైనేజీలను తక్షణమే తొలగించాలని, ఆయకట్టు కాలువలను పునరుద్ధరించి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని, ఆక్రమణలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే పూర్తయ్యాక ప్రభుత్వం తీసుకునే చర్యలే ఈ చెరువు భవిష్యత్తును తేల్చనున్నాయని, ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కఠినమైన చర్యలు ఉండాలని, లేనిపక్షంలో అశ్వారావుపేట రైతాంగం ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు సిద్ధమవుతోందని సమాచారం.

# శ్రీ రామ చంద్ర గోపాల కృష్ణ మఠంలో..

- ఉగాది కార్యక్రమాలు!





**ఈకాలం ఆదిలాబాద్ :** ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు తెలంగాణ సాంప్రదాయం ప్రకారముగా ఉగాది పచ్చడి, గుడాల పంపిణీ చేస్తారు. మంగళవారం సమితి సభ్యులతో జరిగిన సమావేశంలో శ్రీ రామ చంద్ర గోపాల కృష్ణ మఠం పీఠాధిపతి యోగానంద సరస్వతీ తెలుగు తిథుల ప్రకారముగా ప్రింట్ చేసిన క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రోజున మఠంలో సాయంత్రం 5 గంటలకు ఆదిలాబాద్ లోని ప్రముఖ పంచాంగ కర్త చికిలి వెంకటేశ్వర శాస్త్రిచే పంచాంగ శ్రవణం ఉంటుందని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన గలరని కోరారు ఈ సమావేశంలో సమితి కోశాధికారి రేణుకుంట రవీందర్, సభ్యులు సామాన్పల్లి నర్సింలు, స్వామి, కందుల రవీందర్, దశరథ్, మామిడి రాజు, ఉరాడే సుభాష్, మహిపాల్, రాజు, కిషన్, అశోక్ రెడ్డి, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లి మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం

రాష్ట్ర మంత్రివర్యులు జ. దామోదర్ రాజానర్సింహా గారి ఆదేశాల అనుసరం నిధులతో ఖమ్మంపల్లి గ్రామంలో 9వ వర్డ్ మరియు 10వ వర్డ్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించటం జరిగింది. చాలా కాలంగా వేచి చూచిన మా కోరిక నెరవేర్చినందుకు మంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన వర్డ్ లో గల ప్రజల మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖమ్మంపల్లి గ్రామంలో చాలా అభివృద్ధి కార్యక్రమలు జరుగుతున్నాయి, 30 లక్షలతో చిన్నచెల్మెడా వేళ్ళు దారిలో కలవట్టు మరియు మహిళా సమీక్య బిల్డింగ్ పనులు చాలా వేగంగా పనులు అవుతున్నాయి అన్నారు మంత్రివర్యులు మా గ్రామం పైన ప్రత్యేక దృష్టితో అభివృద్ధి వైపు నడిపిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు, సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జరీ ప్రభుదాస్ ఉపసర్పంచ్ తుడుం యాదమ్మ గారు యువజనా కాంగ్రెస్ నాయకులు తుడుం ప్రశాంత్ మండల సీనియర్ నాయకులు టి. సంగమేశ్వర్ మాజీ సర్పంచ్ జాస్మిన్ గుడ్డు పటేల్ పంచాయతి కార్యదర్శి శివకుమారి వర్డ్ సభ్యులు ఎల్లగారి రచ్చన్న వారిగుంతం బాబమ్మ బోయిని సంగమేశ్వర్ గడ్డమిది



సిరాజోద్దీన్ కాసువాగుల ఫెరోజ్ బేగరి మీనాకల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కాలనివాసులు.జోగిపేట సంగమేశ్వర్ పైతర మల్లన్న కోట మహేష్ సాలె సంగమేశ్వర్ తప్ప ఖలీల్ రాజకుమార్ గుజ్జరీ బేగరి నరేష్ ప్రభు బేగరి ప్రవీణ్ తుడుం బైగారి పౌలరాజ్ మంగలి రాజు బేగరి రాజు జుట్టు రాజు మంగలి దేశరత్ మంగలి నారాయణ బోయిని నారాయణ శ్రీను బుసరెడ్డిపల్లి సిద్దె అంజయ్య నక్కన్నగారి మహేష్ సింగూర్ మహిబాలిబోయిని కిష్టయ్య బేగరి సతీష్తుడుం బన్నీ బేగరి బన్నీ తుడుం పవన్ గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# వ్యవసాయ మార్కెట్లో తహసీల్దార్ సైదులు ఆకస్మిక తనిఖీలు

- రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచన



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యవసాయ మార్కెట్లో తహసిల్దార్ సైదులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్లోకి వచ్చిన రైతులతో ప్రత్యక్షంగా ఆయన మాట్లాడి ధాన్యం కొనుగోలు విధి విధానాలు, మద్దతు ధర అమలు పరిస్థితిలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్మే సమయంలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను తెలుసుకొని ఎక్కడైనా మోసం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ సెక్రటరీ తో కలిసి పరిస్థితులను సమీక్షించి రైతుల నుంచి వచ్చినటువంటి ఫిర్యాదులను గమనించినట్లు తెలిపారు. ముఖ్యంగా ధాన్యం నాణ్యత కొలవడంలో ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం యంత్రాల ద్వారానే కొలవాలి. చేతులతో కానీ అనాధికార పద్ధతులతో నాణ్యతను అంచనా వేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వని ట్రేడర్స్ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మార్కెట్కు వచ్చే రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

# ఉద్యమకారులను గుర్తించడానికి జ్యుడీషియల్ కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి

- తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు శ్రీను



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమేనా ఉద్యమకారులను గుర్తించడని రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ జేఏసీ నేత శ్రీనివాస్ వ్యక్తం చేశారు, రాష్ట్ర హైకోర్టు ఉద్యమకారులను అభయ హస్తం కింద కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ద్వారా ఆదుకోవాలని చెప్పింది. రాజకీయ పరిణామాలతో కమిటీ ఏర్పడితే ఉద్యమకారుల నష్టపోతారు. క్షేత్రస్థాయిలో నిజమైనా ఉద్యమకారులను గుర్తించడాన్ని చట్టబద్ధత కలిగిన జ్యుడీషియల్ కమిటీ ద్వారా పారదర్శకమైన గుర్తింపు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి కోట్లాడిన ఉద్యమకారుల తగిన గుర్తింపు గౌరవం దక్కాలి అంటే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర జేఏసీ నాయకులు శ్రీను కోరారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇంకుడు గుంతలు మంజూరు

- 23 గ్రామ పంచాయతీలకు మంజూరైనట్లు ఎంపీడీవో వెల్లడి



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద ఇంకుడు గుంతలు మంజూరు అయినట్లుగా ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. ఒక్కొక్క ఇంకుడు గుంతకు రూ.92,747 నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఈనెల 25వ తేదీ వరకు ఎంపిక చేసిన 23 గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంతలను పూర్తిగా నిర్మాణం చేయాలని పంచాయతీరాజ్ ఏఈకి సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణల వల్ల భూగర్భ జలాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ ఇంకుడు గుంతల నిర్మాణాలకు గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు వార్డ్ మెంబర్లు అందరూ సహకరించాలని తెలిపారు.

# హస్తమై నిలబడతా మీ దామోదర రాజనరసింహ



ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైనా సైన్యమై నిలబడుతా!ఎన్ని చెడు ఈదురు గాలులు వీచిన కొండనై నిలబడుతా!ప్రజల సంక్షేమానికై అభివృద్ధి యుద్ధంలో వీరుడనై నిలబడుతా!సబ్బండ వర్గాల ఆశయ సాధన కోసం వజ్రాయుధమై నిలబడతా!ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తమై నిలబడతా! అక్క చెల్లెళ్ళకు కన్నీళ్లు తుడిచే తోబుట్టువునై నిలబడుతా! దుష్ట శక్తులకు దుర్మార్గపు ఆలోచన చేసేవారికి ఉగ్ర నరసింహుడునై నిలబడుతా! అందరి ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబ సంక్షేమాన్ని కోరే పెద్దన్ననై నిలబడుతా! అన్నా అని పిలుచే ఆత్మీయులకు దామన్ననై నిలబడతా! నేనున్నా..నీ వెంటే ఉంటా..మీ అడుగులో అడుగై.. వెన్నంటే ఉంటా.. అక్షర కుసుమాలు వెదజల్లే విద్యార్థుల కోసం..విద్యా వైద్యంలో ప్రజల ఆరోగ్యం కోసం... నిరంతరం మీ సేవలో మీ సిలారపు దామోదర రాజనర్సింహ.సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149